జగిత్యాల: హోలీ వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్ సత్యప్రసాద్ దంపతులు, అదనపు కలెక్టర్ బీఎస్ లత, ఇతర అధికారులు

జగిత్యాల: బాలసదనం చిన్నారులతో కలెక్టర్ సత్యప్రసాద్, అదనపు కలెక్టర్ బీఎస్ లత, ఇతర అధికారులు

జగిత్యాలకలెక్టరేట్: పోలీసు అధికారులతో కలిసి హోలీ వేడుకలు జరుపుకొంటున్న ఎస్పీ అశోక్‌కుమార్

ఆనందోత్సాహాలతో హోలీ

- జిల్లా వ్యాప్తంగా ఘనంగా వేడుకలు
- ఉత్సాహంగా పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు

జగిత్యాల/మెట్‌పల్లి/కోరుట్ల/ధర్మపురి/జగిత్యాల టౌన్/రూరల్/కలెక్టరేట్/మల్లాపూర్/మేడిపల్లి/కోరుట్ల రూరల్/ఇబ్రహీంపట్నం/మారుతీనగర్/కోరుట్లరూరల్/పెగడపల్లి/వెల్గటూర్/కథలాపూర్/ రాయికల్/ మెట్‌పల్లి రూరల్, మార్చి 14: జిల్లా వ్యాప్తంగా ప్రజలు శుక్రవారం హోలీ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకొన్నారు. చిన్నా పెద్ద తేడా లేకుండా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని హోలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. కాగా, జిల్లా కేంద్రంలోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో కలెక్టర్ సత్యప్రసాద్ దంపతులు అదనపు కలెక్టర్ బీఎస్ లత, ఉద్యోగ సంఘాల నాయకులు, జిల్లా అధికారులతో కలిసి హోలీ వేడుకలు జరుపుకొన్నారు. అలాగే, కలెక్టర్ సత్యప్రసాద్, అదనపు కలెక్టర్ బీఎస్ లతను టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు మిర్యాల నాగేందర్ రెడ్డి, కార్యదర్శి అమరేందర్‌రెడ్డి, నాయకులు కలిసి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. జగిత్యాలలో ఐఎంఏ ఆధ్వర్యంలో సహజ రంగులతో హోలీ సంబురాలు నిర్వహించారు. ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గూడూరి హేమంత్ కుమార్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి డాక్టర్ కోటగిరి సుధీర్‌కుమార్, డాక్టర్ జయపాల్ రెడ్డి, డాక్టర్ పద్మిని, డాక్టర్ గూడూరి శ్రీలత, డాక్టర్ వొడ్నాల రజిత పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలసదనం చిన్నారులు కలెక్టర్ సత్యప్రసాద్, అదనపు కలెక్టర్ బీఎస్ లతను కలిసి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారులకు మిఠాయిలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి డాక్టర్ నరేశ్, జిల్లా బాలల పరిరక్షణ అధికారి హరీశ్, బాలసదనం ఉద్యోగి మమత, తదితరులు పాల్గొన్నారు. జగిత్యాలలోని ధన్వంతరి ఆలయంలో జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత ప్రత్యేక పూజలు చేశారు. జగిత్యాల నియోజకవర్గ ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ ఏఎంసీ మాజీ చైర్‌పర్సన్ శీలం ప్రియాంక, జాగృతి నాయకురాలు అనురాధ, నాయకులు ఉన్నారు. అలాగే, జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ అశోక్ కుమార్‌ను పోలీసు అధికారులు కలిసి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్పీ, పోలీసు అధికారులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ వేడుకలు జరుపుకొన్నారు. అడిషనల్ ఎస్పీ భీమ్‌రావు, డీఎస్పీలు రఘుచందర్, రాములు, ఇన్‌స్పెక్టర్లు ఆరీఫ్ అలీఖాన్, రాంనరసింహారెడ్డి, వేణుగోపాల్, సురేశ్, కృష్ణారెడ్డి, నీలం రవి, ఆర్ఐలు కిరణ్ కుమార్, వేణు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. మెట్‌పల్లి పట్టణంలో ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక, బార్ అసోసియేషన్, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో హోలీ వేడుకలు నిర్వహించారు. అలాగే, ఆయా గ్రామాల్లో ప్రజలు ఘనంగా వేడుకలు జరుపుకొన్నారు.

ఆలయంలో హారతి తీసుకుంటున్న జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత

జగిత్యాల: జిల్లా కేంద్రంలో హోలీ వేడుకల్లో పాల్గొన్న ఐఎంఏ సభ్యులు

మెట్‌పల్లి: పట్టణంలో హోలీ వేడుకల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు

జెండా ఊపి పోటీలను ప్రారంభిస్తున్న అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్తయ్యరెడ్డి

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

మెట్‌పల్లి, మార్చి 14: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్యరెడ్డి సూచించారు. మెట్‌పల్లి పట్టణంలోని మినీ స్టేడియంలో జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ముత్తయ్యరెడ్డి మాట్లాడుతూ, క్రీడలతో మానసికోల్లాసం, స్నేహ సంబంధాలు పెంపొందుతాయని తెలిపారు. విద్య, ఉద్యోగాల్లో క్రీడాకారులకు మంచి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. పోటీల్లో గెలుపోటములు సహజమని, ఓటమిని స్ఫూర్తిగా తీసుకొని గెలుపు కోసం సాధన చేయాలని సూచించారు. ఈ పోటీల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులను ఈనెల 23న హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఈటీలు స్వప్న, కార్తీక్, ప్రశాంత్, వేణు, అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు గజెల్లి రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా యోగ నరసింహ స్వామి తెప్పోత్సవం

ధర్మపురి, మార్చి 14: ధర్మపురిలో లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం బ్రహ్మపుష్కరిణి (కోనేరు)లో యోగ నరసింహస్వామి వారి తెప్పోత్సవం, డోలోత్సవం వైభవంగా నిర్వహించారు. మొదట ఆలయం నుంచి స్వామి వారి ఉత్సవమూర్తులను అందంగా అలంకరించిన సేవపై ఉంచి మేళతాళాల మధ్య ఊరేగింపుగా కోనేరు వద్దకు తీసుకువచ్చారు. కోనేరులో అలంకరించిన హంస వాహనం పై ఆసీనులను చేసి కోనేరు చుట్టూ భక్తుల గోవింద నామ స్మరణల మధ్య ఐదు ప్రదక్షిణలు చేశారు. అనంతరం కోనేరు మధ్యలో గల మండపంలోని ఊయలలో స్వామి వారలను ఉంచి పండితులు మంత్రోచ్చరణల మధ్య డోలోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఈవో సంకటాల శ్రీనివాస్, ధర్మకర్తల మండలి చైర్మన్ రవీందర్, ధర్మకర్తలు మహేందర్, వెంకటేశ్, పోచన్న, రవీందర్, పవన్‌కుమార్, మల్లేశ్, శ్రీధర్, సాయికిరణ్, తిరుపతి, గణేశ్‌కుమార్, సౌజన్య, గంగాధర్, ఆలయ ఉప ప్రధాన అర్చకుడు శ్రీనివాసాచార్య పాల్గొన్నారు.

కోనేరులో హంస వాహనం పై స్వామి వారి తెప్పోత్సవం

అందని బిల్లులు.. సాగని పనులు

అసంపూర్తిగా నిలిచిపోయిన మెట్‌పల్లి సామాజిక వైద్యశాల నూతన భవనం

- అసంపూర్తిగా మెట్‌పల్లి దవాఖాన భవన నిర్మాణం
- త్వరగా పూర్తి చేయాలని ప్రజల వేడుకోలు

మెట్‌పల్లి, మార్చి 14: మెట్‌పల్లి పట్టణంలోని సామాజిక వైద్యశాల (సీహెచ్‌సీ) భవన నిర్మాణ పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. ఏడాది కాలంగా నిధులు విడుదల కాక, కాంట్రాక్టర్‌కు బిల్లులు చెల్లించకపోవడంతో పనులు ముందుకు సాగడం లేదు. మెట్‌పల్లి పట్టణం, మండలంతో పాటు ఇబ్రహీంపట్నం, మల్లాపూర్, కథలాపూర్, కోరుట్ల, నిజామాబాద్, నిర్మల్ జిల్లాల్లోని కమ్మర్‌పల్లి, భీంగల్, ఖానాపూర్, తదితర మండలాల ప్రజలు వైద్య సేవల కోసం దవాఖానకు వస్తుంటారు. దవాఖాన భవనం శిథిలావస్థకు చేరడం, స్లాబ్ కింది భాగంలో పెచ్చులూడడం, వానకాలంలో స్లాబ్‌పై నుంచి కిందకు ఊరవడం, గదులు ఇరుకుగా ఉండడం వంటి సమస్యలతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో అన్ని వసతులతో కూడిన నూతన భవన నిర్మాణానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 7.50 కోట్లు మంజూరు చేసింది. 63వ జాతీయ రహదారి పక్కన సామాజిక వైద్యశాల ఆవరణలోని స్థలంలో భవన నిర్మాణాన్ని తలపెట్టారు. 2023 జనవరి 5న అప్పటి వైద్యారోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు చేతుల మీదుగా శిలాఫలకాన్ని ఆవిష్కరించి, భవన నిర్మాణ పనులను ప్రారంభించారు. జీ ప్లస్ వన్ భవన నిర్మాణ పనులు కొంత కాలం పాటు చకచకా సాగాయి. ఏడాది కాలంగా పనులు నిలిచిపోయాయి. సంబంధిత కాంట్రాక్టర్‌కు చేసిన పనులకు సంబంధించి బిల్లులు రాకపోవడంతో పనులు నిలిపివేసినట్లుగా సంబంధిత ఇంజినీరింగ్ విభాగం అధికారులు చెబుతున్నారు. ఇప్పటి వరకు జరిగిన పనులకు సంబంధించి రూ.1.18 కోట్లు విడుదలవగా, మరో రూ. 2.10 కోట్లు పెండింగ్‌లో ఉన్నట్లు సమాచారం. నిధుల విడుదలలో జాప్యం కారణంగా భవన నిర్మాణ పనులు నిలిచిపోయాయి. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నిధులు విడుదల చేసి, దవాఖాన భవన నిర్మాణ పనులు పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు.

ఎస్సారెస్పీ కాలువలో పడి యువకుడి మృతి

సాగర్ (ఫైల్)

జగిత్యాల రూరల్, మార్చి 14: మండలంలోని వెల్దుర్తి-బాలాజీపల్లి శివారులో గల ఎస్సారెస్పీ డీ-64 కెనాల్‌లోకి ఈతకు వెళ్లి వెల్దుర్తి గ్రామానికి చెందిన సాగర్ (30) శుక్రవారం మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వెల్దుర్తికి చెందిన సాగర్ జిల్లా కేంద్రంలోని మార్కండేయ టెంపుల్ వద్ద పాల వ్యాపారం నిర్వహిస్తూ జగిత్యాలలో నివసిస్తున్నాడు. కాగా, మిత్రులతో కలిసి వెల్దుర్తి గ్రామంలో హోలీ వేడుకలు చేసుకున్నాడు. అనంతరం స్నానం చేయడానికి డీ-64 కెనాల్‌లోకి వెళ్లాడు. కెనాల్‌లో దూకగా నీటి ప్రవాహానికి కొట్టుకుపోయాడు. మిత్రులు గాలింపు చర్యలు చేపట్టగా కొద్ది దూరంలో సాగర్ మృతదేహం దొరికింది. కాగా, సాగర్‌కు భార్య, కొడుకు, కూతురు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నారు. కాగా, జగిత్యాల ప్రభుత్వ దవాఖానలో సాగర్ మృతదేహాన్ని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సందర్శించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు.

మాజీ సర్పంచ్ గల్లంతు

దేవక్క

కోరుట్ల రూరల్, మార్చి 14: కోరుట్ల మండలం మోహన్‌రావుపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పూదరి దేవక్క(70) ఎస్సారెస్పీ కెనాల్‌లో గల్లంతు అయ్యింది. స్థానికులు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. దేవక్క శుక్రవారం ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో బంధువులు, తెలిసిన వారి ఇండ్లల్లో వెతికినా ఆచూకీ దొరకలేదు. ఈ క్రమంలో మేడిపల్లి మండలం వల్లంపల్లి గ్రామ శివారులోని ఎస్సారెస్పీ కెనాల్ వద్ద దేవక్క చెప్పులు, సెల్‌ఫోన్ గుర్తించారు. దీంతో దేవక్క కెనాల్‌లో పడిందని భావిస్తున్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
PLOT FOR SALE
★హైదరాబాద్‌లో నూతన నగరం ఫ్యూచర్ సిటీ శ్రీశైలం హైవే మహేశ్వరంలో ఓపెన్ ప్లాట్స్ కలవు. 100 చ.గజాలు 6 లక్షలు మాత్రమే... మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు... 100% రిటర్న్స్... EMI కలదు. Cont: 8008091512.
NT-330716

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

31లోగా ఎల్ ఆర్ ఎస్ రుసుం చెల్లించాలి

జగిత్యాల రూరల్, మార్చి 14: ఎల్ఆర్ఎస్ రుసుం ఈనెల 31వ తేదీలోగా చెల్లించి, 25% రాయితీ పొందాలని ఎంపీవో కందుకూరి రవిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. 2020లో రూ. 1000 ఫీజు చెల్లించిన వారికి ప్రస్తుతం అవకాశం ఉందని, మిగతా వారికి మళ్లీ ఆప్షన్ వస్తుందని పేర్కొన్నారు. రూ. వెయ్యి కట్టిన దరఖాస్తు దారుల వివరాలు గ్రామ పంచాయతీ కార్యదర్శి లాగిన్‌లో వస్తాయని తెలిపారు.

ఎమ్మెల్యేను కలిసిన పీఆర్టీయూ నాయకులు

ఎమ్మెల్యేకు హోలీ శుభాకాంక్షలు తెలుపుతున్న పీఆర్టీయూ నాయకులు

జగిత్యాల, మార్చి 14: జగిత్యాలలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను పీఆర్టీయూ (టీఎస్) జిల్లా నాయకులు కలిసి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో పీఆర్టీయూ (టీఎస్) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బోయినిపెల్లి ఆనందరావు, యాల్ల అమర్నాథ్ రెడ్డి, రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు ఏవీఎన్ రాజు, రవికుమార్, శ్రీనివాసరెడ్డి, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీవేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

మేడిపల్లి, మార్చి 14: భీమారం మండలం గోవిందారంలోని లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలకు శుక్రవారం బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు నెల్లుట్ల పూర్ణిమ, ప్రభాకర్, గంగం స్వరూప, మహేశ్, బాలసాని రవిగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

రాయికల్, మార్చి 14: ఇటిక్యాలలో లక్ష్మీవేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామి వారి రథోత్సవం వైభవంగా నిర్వహించారు. స్వామి వారిని జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయన వ్యవస్థాపకుడు వంశీవర్ధన్ రావు, విష్ణువర్ధన్‌రావు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా లక్ష్మీనరసింహస్వామి రథోత్సవం

వెల్గటూర్: లక్ష్మీనరసింహస్వామి రథాన్ని లాగుతున్న ఎమ్మెల్యే, భక్తులు

వెల్గటూర్, మార్చి 14: నాగపల్లి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రథోత్సవం, జాతర ఘనంగా నిర్వహించారు. విప్ లక్ష్మణ్‌కుమార్ హాజరై పూజలు చేశారు. ట్రాఫిక్ సమస్య ఏర్పడకుండా ఎస్ఐ ఉమాసాగర్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆలయ కమిటీ చైర్మన్ నైనాల అజయ్, ఉపాధ్యక్షుడు పాదం సురేశ్, కోశాధికారి తరల్ల శివ, నాయకులు వెంకటేశ్, రాంచందర్‌రావు, గజేందర్‌రావు, లక్ష్మీనారాయణ, రమేశ్, హరీశ్, భక్తులు పాల్గొన్నారు.

కథలాపూర్, మార్చి 14: కథలాపూర్ మండలం గంభీర్‌పూర్, ఇప్పపెల్లి గ్రామాల్లో లక్ష్మీనరసింహస్వామి జాతర ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ దాసరి గంగాధర్, తదితరులు హాజరై ప్రత్యేక పూజలు చేశారు.

అనభేరికి ఘన నివాళి

అనభేరి ప్రభాకర్‌రావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎల్లాపి సంఘం నాయకులు, విశ్రాంత ఉద్యోగులు

మెట్‌పల్లి, మార్చి 14: మెట్‌పల్లి పట్టణంలోని కళానగర్‌లో శుక్రవారం తెలంగాణ సాయుధ పోరాట యోధుడు అనభేరి ప్రభాకర్‌రావు వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి ఎల్లాపి సంఘం సభ్యులు, విశ్రాంత ఉద్యోగులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నిజాం నిరంకుశ పాలనకు, భూస్వామ్య పెత్తందారి వ్యవస్థకు వ్యతిరేకంగా అనభేరి చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, ఎల్లాపి సంఘం నాయకులు తుల రాజేందర్‌రావు, జాజాల రాజగోపాల్‌రావు, బాస శ్రీనివాస్‌రావు, నర్సింగరావు, ప్రభాకర్‌రావు, హన్మంత్‌రావు, వెంకటేశ్వర్‌రావు, లక్ష్మణ్‌రావు, రవీంధర్‌రావు, సత్యనారాయణ, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి పళ్లాలు, గ్లాసులు వితరణ

కథలాపూర్, మార్చి 14: కథలాపూర్ మండలం చింతకుంటలోని రామాలయం, హనుమాన్ ఆలయాల్లో నిర్వహించే అన్నదాన కార్యక్రమం కోసం స్టీల్ పళ్లాలు, గ్లాసులను స్థానిక ప్రభుత్వ పాఠశాల 2004-05 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ నాగం భూమయ్య, భైర మల్లేశం, బొడ్డు బాలు, పోకతోట రాజన్న, వంచె రాజు, కొప్పుల భూమయ్య, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఇబ్రహీంపట్నం, మార్చి 14: మండలంలోని అమ్మక్కపేట, డబ్బ గ్రామాల్లో శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు త్రీఫేస్ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో ఏఈ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

సద్వినియోగం చేసుకోవాలి

కోరుట్ల, మార్చి 14: కోరుట్ల డిపో పరిధిలో శనివారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ మనోహర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రయాణికులు ఫోన్ నంబర్ 83745 34961లో సంప్రదించి సమస్యలు, సలహాలు తెలుపాలని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని పట్టణ, పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రజల జీవితాలు రంగులమయం కావాలి

మెట్‌పల్లి టౌన్, మార్చి 14: హోలీ పండుగ ప్రజల జీవితాల్లో రంగులు నింపాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పేర్కొన్నారు. పట్టణంలో శుక్రవారం హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నా పెద్దా తేడా లేకుండా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ వేడుకలను జరుపుకొన్నారు.

మా ఊరికి బస్సు నడపండి

గొల్లపల్లి, మార్చి 14: మా ఊరికి ఆర్టీసీ బస్సు నడపాలని డయల్ యువర్ డీఎం కార్యక్రమంలో శుక్రవారం వెంగళాపూర్ మాజీ సర్పంచ్ బలభక్తుల కిషన్ విజ్ఞప్తి చేశారు. జగిత్యాల నుంచి లక్ష్మీపూర్, వెంగళాపూర్, నందిపల్లి, రాపల్లి వరకు, తిరిగి రాపల్లి నుంచి మల్లన్నపేట్, శంకర్‌రావుపేట్, వెంగళాపూర్, లక్ష్మీపూర్ మీదుగా జగిత్యాల వరకు రోజుకు రెండు ట్రిప్పులు నడపాలని కోరారు.

బీమా డబ్బులు అందజేత

శంకరపట్నం, మార్చి 14: తాడికల్ గ్రామంలో ఇటీవల శ్రీవెంకటేశ్వర పురుషుల పొదుపు సంఘం సభ్యుడు ఎండీ సర్వర్ అనారోగ్యంతో మృతిచెందగా అతడి కుటుంబ సభ్యులకు సంఘం ద్వారా వచ్చిన బీమా డబ్బులను శుక్రవారం అందజేశారు. కుటుంబానికి సామూహిక బీమా క్లెయిమ్‌లు 1, 2, అభయనిధి విపత్సహాయం కింద మొత్తం రూ. 70 వేలు నగదు అందించారు. ఇక్కడ పొదుపు సంఘం అధ్యక్షుడు నరహరి రాజిరెడ్డి, ఉపాధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్‌గౌడ్, సభ్యులు ఉప్పరి సంపత్, ఆడెపు ఎల్లయ్య, చామంతుల కుమారస్వామి, పూదరి మొగిలయ్య, బొమ్మదేని చంద్రమౌళి, ఆరెపల్లి ఓదెలు, కొత్త ఆనందరెడ్డి, పాండ్రాల శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యులు పోలు రమేశ్, ఎండీ రఫీ ఉన్నారు.

నిరుపేద ఆడబిడ్డ పెళ్లికి సాయం

గంగాధర, మార్చి 14 : మండలంలోని కొండాయపల్లి గ్రామానికి చెందిన ద్యావ దుర్గయ్యకు ముగ్గురు కూతుర్లు కావడంతో కూలి పనులు చేసుకుంటూ కష్టాలు పడి ఇద్దరు బిడ్డల పెళ్లిలు చేయగా, ప్రస్తుతం చిన్న కుమార్తె జ్యోతికి వివాహం నిశ్చయమైంది. నిరుపేద కుటుంబ కావడంతో పెళ్లికి ఆర్థిక ఇబ్బందులు ఎదురయ్యాయి. విషయాన్ని గ్రామస్తుల సహకారంతో నాయకుడు తూడి లచ్చయ్య దృష్టి తీసుకువచ్చాడు. స్పందించిన లచ్చయ్య జ్యోతి పెళ్లి కోసం ఆర్థిక సహకారం అందజేస్తామని తెలిపారు. నిరుపేద యువతి వివాహానికి అండగా నిలిచిన తూడి లచ్చయ్యకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

సెలవు రోజుల్లోనూ యథావిధిగా కౌంటర్లు

కార్పొరేషన్, మార్చి 14: ఈ నెలతో ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున నగర ప్రజలు పన్నులు చెల్లించడానికి వీలుగా అన్ని సెలవు దినాల్లోనూ నగర పాలక సంస్థ కార్యాలయంలోని కౌంటర్లు పని చేస్తాయని అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్ తెలిపారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ ఆడిటోరియంలో నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలు, ప్రభుత్వ కార్యాలయాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. emunicipal.telangana.gov.in ద్వారా ఆన్‌లైన్ లోనూ డిజిటల్ పేమెంట్ ఇంటి వద్ద నుంచి కూడా చేయవచ్చని తెలిపారు.

అర్ధరాత్రి ఎస్పీ ఆకస్మిక తనిఖీలు

ఎస్ఐని వివరాలు అడిగి తెలుసుకుంటున్న ఎస్పీ అశోక్‌కుమార్

జగిత్యాల కలెక్టరేట్, మార్చి 15: జగిత్యాల టౌన్, కోరుట్ల, మెట్‌పల్లి పోలీస్ స్టేషన్లను గురువారం అర్ధరాత్రి ఎస్పీ అశోక్ కుమార్ తనిఖీ చేశారు. రాత్రి పూట పోలీసులు నిర్వహిస్తున్న పెట్రోలింగ్, గస్తీని స్వయంగా పరిశీలించారు. పోలీస్ స్టేషన్లలో రికార్డులను పరిశీలించి, సిబ్బంది వివరాలు, విధుల గురించి అడిగి తెలుసుకున్నారు.

కేజీబీవీకి రోడ్డు సౌకర్యం

పెగడపల్లి, మార్చి 14: మండల కేంద్రంలోని ప్రధాన రోడ్డు నుంచి కస్తూర్బా వరకు ఉపాధి హామీ నిధులతో సీసీ రోడ్డు నిర్మించారు. రోడ్డు నిర్మాణంతో ప్రయాణ కష్టాలు తొలగిపోయాయని పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ప్రతిభావంతురాలికి సత్కారం

నవ్యను సన్మానిస్తున్న వాల్మీకి బోయ సంఘాల జిల్లా అధ్యక్షుడు

మల్లాపూర్, మార్చి 14: మండల కేంద్రానికి చెందిన సుంచుల నవ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్‌గా ఎంపికైంది. కాగా, శుక్రవారం ఆమెను వాల్మీకి బోయ సంఘం జిల్లా అధ్యక్షుడు మినుగు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు పెనుకుల మల్లేశ్, కోరె నాగరాజ్ పాల్గొన్నారు.

క్రీడలతో స్నేహభావం పెంపొందుతుంది

మేడిపల్లి, మార్చి 14: క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని టీపీసీసీ గల్ఫ్ కన్వీనర్ సింగిరెడ్డి నరేశ్‌రెడ్డి పేర్కొన్నారు. మన్నెగూడెం గ్రామంలో మాజీ సర్పంచ్ తేలు నరేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో విన్నర్‌గా తాండ్రియాల గ్రామ జట్టు, రన్నర్‌గా మన్నెగూడెం గ్రామ జట్టు నిలిచాయి. విజేత జట్లకు ట్రోఫీ, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆన్‌రెడ్డి గంగారెడ్డి, బద్ధం వినయ్‌రెడ్డి, హరీశ్, తదితరులు పాల్గొన్నారు.

విజేత జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న టీపీసీసీ గల్ఫ్ కన్వీనర్ నరేశ్‌రెడ్డి